| 7 | | బహోబాలాపూర్ |
| 8 | | ధామ్ర |
| 9 | | విశాఖపట్నం |
| 10 | ఆంధ్రప్రదేశ్ | నిజాంపట్నం |
| 11 | | కాకినాడ |
| 12 | | మచిలీపట్నం |
| 13 | | నాగపట్నం |
| 14 | | కారైకల్ |
| 15 | | చెన్నై |
| 16 | | పళైవర్ |
| 17 | తమిళనాడు | కడలూర్ |
| 18 | | పాండిచ్చేరి |
| 19 | | చిన్నముట్టం |
| 20 | | మండపం |
| 21 | | ట్యూటికోరిన్ |
| 22 | | కొలాచెల్ |
| 23 | | థొప్పుమ్పాడి |
| 24 | | వింజం |
| 25 | | తోట్టప్పల్లి |
| 26 | కేరళ | కాయంకులమ్ |
| 27 | | బేపోర్ |
| 28 | | శక్తికులంగర |
| 29 | | మునంబం |
| 30 | | పుథియప్ప |

| | | |
|---|---|---|
| 31 | కర్ణాటక | తాడ్రి |
| 32 | | కర్వార్ |
| 33 | | మంగళూరు |
| | | |
| 34 | | హోన్నావర్ |
| 35 | | మాల్పే |
| 36 | | గంగోలి |
| | | |

| | | |
|---|---|---|
| 37 | గోవా | కట్బోన |
| 38 | | మాలిమ్ |
| 39 | మహారాష్ట్ర | రత్నగిరి (మిర్కర్వాడ) |
| 40 | | శాసన్ డాక్ |
| 41 | మహారాష్ట్ర | హర్నై |
| 42 | గుజరాత్ | వెరవల్ |
| 43 | | మంగ్రోల్ |
| 44 | | పోర్బందర్ |

## చేపల దిగుమతులపై మూల్యాంకనం

సెప్టెంబర్ 2018లో 44 దిగుమతి ప్రదేశాల నుంచి మొత్తం 83,878.88 టన్నుల సముద్ర చేపలు దిగుమతైనట్టు నమోదైంది. ఈ నెలలో 30,605.87 టన్నులను (36%) నమోదులో చేయడంలో పెలాజిక్ ఫిన్ఫిష్లు ముఖ్య పాత్ర పోషించాయి, దాని తర్వాత 30,033.30 టన్నులు (~36%) నమోదులో షెల్ఫిష్లు అదే స్థాయిలో దోహదపడ్డాయి. మొత్తం దొరికిన వాటిల్లో 21%తో డీమెర్సల్ ఫిన్ఫిష్లు 23,239.71 టన్నుల పరిమాణం మాత్రమే ఉన్నాయి. (చిత్రం. 1).

షెల్ఫిష్ దిగుమతుల్లో మొలస్కాన్లు 75% కంటే ఎక్కువ ఉన్నాయి, ఇక్కడ స్క్విడ్ అత్యధిక పరిమాణాన్ని నమోదు చేసింది. క్రస్టేసియన్ల విషయానికొస్తే, వీటిలో కరికడి రొయ్యలది ప్రధాన వాటా.

మొత్తం పట్టిన వాటిల్లో 110 రకాల సముద్ర మత్స్య వస్తువులు ఉన్నాయి, వరస ప్రకారం చూస్తే వీటిల్లో మొదటి ఐదు స్క్విడ్, రిబ్బన్ ఫిష్, నురుగు చేప, జపనీస్ థ్రెడ్ఫిన్ బ్రీమ్, ఇండియన్ మాకేరల్ (చిత్రం. 2) ఉన్నాయి. మొత్తం పట్టిన వాటిలో ఈ 5 మత్స్య రకాలు 53%గా ఉన్నాయి. రీఫ్ కాడ్, లెదర్ జాకెట్, క్రోకర్ సైతం ప్రతి రకం 2500 టన్నుల కంటే ఎక్కువ రికార్డ్ ఉత్పత్తిలో తమ వంతు సాయం చేశాయి. ఈ నెలలో కనీస దిగుమతి నమోదు చేసిన జాతి బ్లూ మార్లిన్, దీని పరిమాణం 0.20 టన్నులు.

పట్టిక 2. సెప్టెంబర్ 2018లో నమోదైన జాబితా వివిధ మత్స్య వస్తువుల పరిమాణాన్ని సూచిస్తుంది. అన్నింటిలోకి పెలాజిక్ ఫిన్ ఫిష్ వర్గాలు, రిబ్బన్ చేపలు అలాగే ఇండియన్ మాకేరల్ ప్రధానమైనవి, ఇక డీమెర్సల్ ఫిన్ ఫిష్ విషయానికొస్తే, ఇందులో జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ రీఫ్ కాడ్ ఉన్నాయి. స్క్విడ్, కటిల్ ఫిష్లు షెల్ఫిష్ వర్గాల్లో ప్రధాన రకాలు.




చిత్రం. 1. సెప్టెంబర్ 2018లో వర్గం–వారీగా జరిగిన చేపల దిగుమతులు




చిత్రం. 2. సెప్టెంబర్ 2018లో దిగుమతైన ప్రధాన మత్స్య వస్తువులు

టేబుల్ 2. సెప్టెంబర్ 2018లో వర్గం- వారీగా దిగుమతైన వివిధ రకాల చేపలు

| చేప రకం | పరిమాణం టన్నుల్లో | దొరికిన మొత్తం శాతాల్లో % |
|---|---|---|
| పెలాజిక్ ఫిన్ఫిష్ | | |
| రిబ్బన్ ఫిష్ | 9013.67 | 10.75 |
| ఇండియన్ మాకేరల్ | 7127.12 | 8.50 |
| లెదర్ జాకెట్ | 2818.11 | 3.36 |
| ట్యూనా | 2439.98 | 2.91 |
| ఆంకోవీ | 1197.55 | 1.43 |
| హార్స్ మాకేరల్ | 1197.47 | 1.43 |
| హిల్సా | 1188.45 | 1.42 |
| స్కాడ్ | 1177.59 | 1.40 |
| సీర్ ఫిష్ | 874.51 | 1.04 |
| బాంబే డక్ | 834.06 | 0.99 |
| ఇండియన్ | 821.25 | 0.98 |
| ఆయిల్ సార్డైన్ | | |
| బర్రకుడా | 444.97 | 0.53 |
| లేజర్ సార్డైన్స్ | 233.44 | 0.28 |
| ట్రెవల్లీ | 221.10 | 0.26 |
| హెర్రింగ్స్ | 211.13 | 0.25 |
| డాల్ఫిన్ షిఫ్ | 193.50 | 0.23 |
| క్వీన్ ఫిష్ | 166.86 | 0.20 |
| ఒరియంటల్ బొనిటో | 104.60 | 0.12 |
| సెయిల్ ఫిష్ | 100.94 | 0.12 |
| ముల్లెట్ | 96.74 | 0.12 |
| ఇండియన్ సాల్మన్ | 31.68 | 0.04 |
| సిల్వర్ సిల్లాగో | 29.50 | 0.04 |
| కోబియా | 24.28 | 0.03 |
| మార్లిన్ | 18.29 | 0.02 |
| ఇండియన్ ఇలిషా | 15.90 | 0.02 |
| సీ బాస్ | 12.67 | 0.02 |
| నిడిల్ ఫిష్ | 3.20 | 0.00 |
| మిల్క్ ఫిష్ | 3.20 | 0.00 |
| ఫ్లాట్ నిడిల్ ఫిష్ | 2.63 | 0.00 |
| ఫుసిలైర్ | 1.50 | 0.00 |
| మొత్తం | 30605.87 | 36.49 |
| డిమెర్సల్ ఫిన్ఫిష్ | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 7552.56 | 9.00 |
| రీఫ్ కాడ్స్ | 4540.91 | 5.41 |
| క్రొకర్స్ | 2777.36 | 3.31 |
| పామ్ఫ్రెట్స్ | 1556.58 | 1.86 |
| స్నాపర్ | 1468.04 | 1.75 |
| లిజర్డ్ ఫిష్ | 1391.94 | 1.66 |
| క్యాట్ ఫిష్ | 1280.58 | 1.53 |
| సోల్ ఫిష్ | 825.23 | 0.98 |
| బుల్స్ ఐ | 743.89 | 0.89 |
| ఎల్ | 311.15 | 0.37 |
| పోనీ ఫిషెస్ | 213.95 | 0.26 |

| | | |
|---|---|---|
| గోట్ ఫిష్ | 203.62 | 0.24 |
| రేస్ | 112.44 | 0.13 |
| పర్చెస్ | 67.19 | 0.08 |
| ఘోల్ | 41.48 | 0.05 |
| మూన్ ఫిష్ | 40.56 | 0.05 |
| బ్లాక్ టిప్ షార్క్ | 27.01 | 0.03 |
| సిల్వర్ బిడ్డీ | 24.80 | 0.03 |
| ప్యారట్ ఫిష్ | 18.67 | 0.02 |
| ఎంపరర్ బ్రీమ్ | 17.91 | 0.02 |
| ఇండియన్ హాలిబట్ | 11.12 | 0.01 |
| స్పైన్ ఫుట్స్ | 7.60 | 0.01 |
| ఫ్లైఫిష్ | 2.00 | 0.00 |
| ఎల్లో ఫిన్ సీ బ్రీమ్ | 1.25 | 0.00 |
| గిటార్ ఫిష్ | 1.00 | 0.00 |
| సికెల్ ఫిష్ | 0.45 | 0.00 |
| బ్యాట్ఫిష్ | 0.43 | 0.00 |

| | | |
|---|---|---|
| మొత్తం | 23239.71 | 27.71 |
| షెల్ఫిష్ | | |
| జలచరాలు | | |
| పెనాయిడ్ రొయ్యలు | 6196.585 | 7.39 |
| జవ్లా | 11.455 | 0.01 |
| సముద్ర పీతలు | 1045.639 | 1.25 |
| బురద పీతలు | 76.05 | 0.09 |
| ఎండ్రకాయ | 9.68 | 0.01 |
| మొత్తం జలచరాలు | 7339.409 | 8.75 |
| మొలస్కాలు | | |
| స్క్విడ్ | 12636.355 | 15.07 |
| నురుగు చేప | 8326.007 | 9.93 |
| ఆక్టోపస్ | 1731.53 | 2.06 |
| మొత్తం మొలస్కాలు | 22693.892 | 27.06 |
| మొత్తం షెల్ఫిష్లు | 30033.301 | 35.81 |
| సంపూర్ణ మొత్తం | 83878.88 | 100.00 |




చిత్రం. 3. సెప్టెంబర్ నాటికి ప్రాంతాలవారీగా దిగుమతైన వివరాలు

## ప్రాంతం వారీగా దిగుమతులు

సెప్టెంబర్ 2018లో, చేపల దిగుమతి గరిష్టంగా వాయువ్య తీరం నుండి నమోదైంది, ఇక్కడ మొత్తం 39,081.80 టన్నులు (మొత్తం పట్టిన వాటిలో 47%) మహారాష్ట్ర, గుజరాత్లో ఎంచుకున్న నౌకాశ్రయాల నుంచి చేపలను పట్టినట్టు నివేదికలో తెలిపారు. మొత్తం పట్టిన వాటిల్లో 33%తో కేరళ, కర్ణాటక, గోవాతో కూడిన నైరుతి తీరం రెండవ స్థానంలో నిలిచింది. ఆగ్నేయ తీరాన ఉన్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్లోని 14 నౌకాశ్రయాల నుంచి 6,715.26 టన్నుల దిగుమతి (8%) నమోదు కాగా, ఈశాన్య తీరంలోని పశ్చిమబెంగాల్, ఒడిషాలలో(చిత్రం.3.) 10,547.11 టన్నుల (13%) చేపలను వేటాడారు. ప్రతి ప్రాంతంలో దిగుమతికి దోహదపడిన ఐదు ప్రధాన మత్స్య రకాలు పట్టిక 3లో ఇవ్వడం జరిగింది.

టేబుల్ 3. సెప్టెంబర్ నాటికి ప్రతి ప్రాంతంలో దిగుమతైన ప్రధాన వస్తువులు

| రకం | పరిమాణం టన్నుల్లో | ఈ ప్రాంతంలో దిగుమతైన మొత్తం శాతం % |
|---|---|---|
| నైరుతి | | |
| ఇండియన్ మాకేరెల్ | 5923.60 | 21.51 |
| స్క్విడ్ | 4755.77 | 17.27 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బీమ్ | 2370.12 | 8.61 |
| రీఫ్ కాడ్ | 2001.34 | 7.27 |
| నురుగు చేప | 1547.16 | 5.62 |
| వాయువ్యం | | |
| స్క్విడ్ | 7096.92 | 18.16 |
| రిబ్బన్ ఫిష్ | 7071.51 | 18.09 |
| నురుగు చేప | 5708.79 | 14.61 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బీమ్ | 5020.31 | 12.85 |
| రీఫ్ కాడ్ | 2449.38 | 6.27 |
| ఆగ్నేయం | | |
| నురుగు చేప | 850.13 | 12.66 |
| ట్యూనా | 654.88 | 9.75 |
| స్క్విడ్ | 532.97 | 7.94 |
| సముద్ర పీతలు | 362.61 | 5.40 |
| బ్రౌన్ రొయ్యలు | 359.130 | 5.35 |
| ఈశాన్యం | | |
| క్రొకర్ | 1260.21 | 11.95 |
| హిల్సా | 1157.92 | 10.98 |
| మెరైన్ ష్రింప్ (కంకడి) | 902.16 | 8.55 |
| బాంబే డక్ | 699.67 | 6.63 |
| సముద్ర పీతలు | 542.61 | 5.14 |

## రాష్ట్రాల వారీ దిగుబడులు

గుజరాత్ నుంచి సెప్టెంబర్ నాటికి వచ్చిన అధిక మొత్తం 32122.18 టన్నులు, మొత్తం దొరికిన వాటిలో 38% కంటే ఎక్కువ (చిత్రం4) తరువాత 13,718.05 టన్నులతో కేరళ (16%), 11538.77 టన్ను(14%)లతో కర్నాటక వాటాగా ఉంది.

ఈ కాలంలో అన్నింటికంటే తక్కువ సముద్ర చేపల దిగుబడితో కేవలం 2,248.60 టన్నులతో ఆంధ్రప్రదేశ్ చివరిస్థానం నమోదు చేసుకుంది. పశ్చిమ ప్రాంత రాష్ట్రాలు మొత్తం దిగుబడిలో దాదాపు 80% వాటాతో మిగిలిన తూర్పు కోస్తా రాష్ట్రాలు 20% దిగుబడితో ఉన్నాయి. తూర్పు కోస్తా రాష్ట్రాల్లో పశ్చిమబెంగాల్ రాష్ట్రం అత్యధిక దిగుబడిని నమోదు చేసింది.




చిత్రం. 4. 2018 సెప్టెంబర్ నాటికి రాష్ట్రాలవారీగా చేపల దిగుబడులు (టన్నుల్లో)

టేబుల్ 4లో ఒక్కో రాష్ట్రంలో సెప్టెంబర్ నాటికి ఐదు ప్రధాన చేపల రకాలు ఎంత దిగుబడిని ఇచ్చాయో వివరించడం జరిగింది.

టేబుల్ 4. 2018 సెప్టెంబర్ నాటికి వివిధ రాష్ట్రాల్లో దిగుబడైన ప్రధాన రకాలు

| రకం | పరిమాణం టన్నుల్లో | మొత్తం దిగుబడిలో రాష్ట్ర శాతం% |
|---|---|---|
| కేరళ | | |
| స్క్విడ్ | 3471.18 | 25.32 |
| ఇండియన్ మాకేరెల్ | 2147.14 | 15.66 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 1710.60 | 12.48 |
| స్నాపర్ | 1293.70 | 9.44 |
| నురుగు చేప | 1177.54 | 8.59 |
| కర్నాటక | | |
| ఇండియన్ మాకేరెల్ | 2787.76 | 24.16 |
| రీఫ్ కాడ్ | 1531.64 | 13.27 |
| స్క్విడ్ | 1013.39 | 8.78 |
| లెదర్ జాకెట్ | 872.66 | 7.56 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 659.52 | 5.72 |
| గోవా | | |
| ఇండియన్ మాకేరెల్ | 988.70 | 43.25 |
| రీఫ్ కాడ్ | 418.80 | 18.32 |
| స్క్విడ్ | 271.20 | 11.86 |
| హార్స్ మాకేరెల్ | 128.85 | 5.64 |
| లిటిల్ టన్నీ | 126.90 | 5.55 |
| మహారాష్ట్ర | | |
| స్క్విడ్ | 2189.92 | 31.47 |
| లెదర్ జాకెట్ | 1118.40 | 16.07 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 719.81 | 10.34 |
| హార్స్ మాకేరెల్ | 476.06 | 6.84 |
| సీర్ ఫిష్ | 351.92 | 5.06 |
| గుజరాత్ | | |
| రిబ్బన్ ఫిష్ | 6790.00 | 21.14 |
| నురుగు చేప | 5707.00 | 17.77 |

| రకం | పరిమాణం టన్నుల్లో | మొత్తం దిగుబడిలో రాష్ట్ర శాతం% |
|---|---|---|
| స్క్విడ్ | 4907.00 | 15.28 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 4300.50 | 13.39 |
| రీఫ్ కాడ్ | 2236.40 | 6.96 |
| తమిళనాడు | | |
| నురుగు చేప | 787.39 | 17.63 |
| స్క్విడ్ | 467.85 | 10.47 |
| సముద్ర పీతలు | 236.62 | 5.30 |
| ట్యూనా | 232.57 | 5.21 |
| ఇండియన్ ఆయిల్ సార్డిన్ | 173.14 | 3.88 |
| ఆంధ్రప్రదేశ్ | | |
| ట్యూనా | 422.31 | 18.78 |
| బ్రౌన్ రొయ్యలు | 190.21 | 8.46 |
| తెల్ల రొయ్యలు | 181.63 | 8.08 |
| రిబ్బన్ ఫిష్ | 162.10 | 7.21 |
| సముద్ర పీతలు | 125.99 | 5.60 |
| ఒడిశా | | |
| క్రాకర్ | 575.62 | 21.88 |
| సముద్ర రొయ్యలు (కరిక్కాడ్) | 354.40 | 13.47 |
| ట్యూనా | 145.51 | 5.53 |
| సముద్ర పీతలు | 143.11 | 5.44 |
| ఇండియన్ ఆయిల్ సార్డిన్ | 137.48 | 5.23 |
| పశ్చిమ బెంగాల్ | | |
| హిల్సా | 1081.59 | 13.66 |
| క్రాకర్ | 684.58 | 8.65 |
| బాంబే డక్ | 628.11 | 7.93 |
| సముద్ర రొయ్యలు (కరిక్కాడ్) | 547.76 | 6.92 |
| సముద్ర పీతలు | 399.51 | 5.05 |

### నౌకాశ్రయాల- వారీగా దిగుమతి

చిత్రాలు 5,6 ఆయా నెలలో పశ్చిమ తీరం, తూర్పు తీర ఓడ రేవుల్లో నమోదైన చేపల దిగుబడులు సమాచారాన్ని తెలియజేస్తాయి. గుజరాత్లోని వెరవల్ ఓడరేవులో అత్యధికంగా 18,361.50 టన్నులు (22%) దిగుబడి కాగా తరువాతి స్థానంలో పోర్బందర్ ఓడరేవుకు 9346.68 టన్నులతో ఉంది. తూర్పుతీరానికి తోడు దిఘ (శంకర్పూర్) ఓడరేవు 2958.11 టన్నుల అధిక దిగుబడితో మొత్తం దిగుబడిలో 4%గా ఉంది. అతి తక్కువ పరిమాణంతో సముద్ర చేపల దిగుమతిలో తమిళనాడులోని మండపం ఓడరేవు (56.15 టన్నులు) చివరిస్థానంలో ఉంది.




చిత్రం. 5. 2018 సెప్టెంబర్ నాటికి పశ్చిమ తీరంలోని ఓడరేవుల్లో నమోదైన దిగుబడులు (టన్నుల్లో)




చిత్రం. 6. 2018 సెప్టెంబర్ నాటికి తూర్పు తీరంలోని ఓడరేవుల్లో నమోదైన దిగుబడులు (టన్నుల్లో)

### పడవల రాకల మదింపు

2018 సెప్టెంబర్ నాటికి మొత్తం పడవలు 29,333 రాగా అందులో వెరవల్ ఓడరేవుకు అత్యధిక సంఖ్యలో (3708) పడవలు వచ్చినట్టు నమోదైంది. తరువాతి స్థానంలో 3023 పడవలరాకతో పోర్బందర్ ఆక్రమించింది. ఓడరేవుల్లో లంగరు వేసిన చేపలు పట్టే పడవల్లో 80% ట్రాలర్లు కాగా మిగిలినవి పర్సెయనర్స్, గిల్ నెటర్లు, లాంగ్లైనర్లతో పాటు సంప్రదాయ పద్ధతిలో పట్టేవి.

### తారతమ్య విశ్లేషణ

0218 సెప్టెంబర్ సమాచారం అంతకుముందు నెల సమాచారంతో పోలికను పటం5 తెలియజేస్తుంది. అంతకు ముందు నెలతో పోలిస్తే సెప్టెంబర్లో ఆగస్ట్ కంటే 36,000 టన్నుల పెరుగుదల కనిపిస్తున్నది. సెప్టెంబర్లో మొత్తం దిగుబడుల్లో పెలాజిక్ ఫిన్ఫిష్, షెల్ఫిష్ల పరిమాణం మిగిలిన వాటితో పోలిస్తే సమానంగా ఉంది. అయితే పెలాజిక్ ఫిన్ఫిష్ వాటా గత నెల కంటే 7% పెరిగితే షెల్ఫిష్ వాటా 2% తగ్గింది. ఈ కాలంలో స్క్విడ్ రకం చేపలు అన్ని రకాల చేపల కంటే ఎక్కువ వాటా పొందగా జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ నాలుగవ స్థానంతో సరిపెట్టుకుంది. సెప్టెంబర్లో మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే గుజరాత్ ప్రథమస్థానం, కేరళ ద్వితీయ స్థానం పొందాయి. దిగుబడైన చేపల పరిమాణంతో పోలిస్తే వెరవల్ ఓడరేవు అన్నింటికంటే అగ్రభాగాన నిలిచింది. గత నెలతో పోలిస్తే సెప్టెంబర్లో మొత్తం పడవల రాక కూడా చాలా ఎక్కువగా నమోదైంది.

### సంక్షిప్త సమాచారం

2018 సెప్టెంబర్లో భారతదేశంలోని 44 ప్రధాన చేపల రేవుల్లో నమోదైన సముద్ర చేపల సమాచారాన్ని బట్టి 83,878.88 టన్నులు మొత్తం దిగుబడి లభించింది, అందులో పరిమాణం సమానమొత్తంలో పెలాజిక్ ఫిన్ఫిష్, షెల్ఫిష్ల వాటా ఉంది. ఈ నెలలో రకాల వారీగా చేపల దిగుమతిని పరిశీలిస్తే స్క్విడ్ రకం ప్రధానవాటాదారుగా నిలుస్తుంది. సెప్టెంబర్లో మొత్తం నమోదైన దిగుబడిలో 80% పశ్చిమతీరం నుంచి ఉంది. ఈ కాలంలో గుజరాత్ దిగుబడిలో అగ్రస్థానం ఉండగా వెరవల్ ఓడరేవులో ఎక్కువ సంఖ్యలో పడవలు వచ్చాయి.

టేబుల్ 5. సమాచారం పోలికతో విశ్లేషణ

| | 2018 జులై | 2018 ఆగస్ట్ | 2018 సెప్టెంబర్ |
|---|---|---|---|
| మొత్తం లభించింది | 23,957.27 t | 47,118.88 t | 83,878.88 t |
| దొరికిన పెలాజిక్ ఫిన్ఫిష్లు | 11,037.42 t (46%) | 13,585.64 t (29%) | 30,605.87 t (36%) |
| దొరికిన డెమర్సల్ ఫిన్ఫిష్లు | 4,685.39 t (20%) | 15,360.49 t (33%) | 23,239.71 t (28%) |
| దొరికిన షెల్ఫిష్లు | 8,234.45 t (34%) | 18,172.75 t (38%) | 30,033.30 t (36%) |
| నమోదైన అత్యధిక రకాలు | ఇండియన్ మాకేరెల్ (10%) | జపనీస్ థ్రెడ్ ఫిన్ | స్క్విడ్ (15%) |
| | | బ్రీమ్ (16%) | |
| అత్యధిక దిగుబడి వచ్చిన రాష్ట్రం | పశ్చిమబెంగాల్ (45%) | కేరళ (26%) | గుజరాత్ (38%) |
| అత్యధిక దిగుబడి నమోదైన ఓడరేవు | దేశప్రాణ్ (20%) | వెరవల్ (11%) | వెరవల్ (22%) |
| మొత్తం పడవల రాక | 11,564 | 17,296 | 29,333 |

# మత్స్యకార మహిళలకు జీవనాధార అభివృద్ధి శిక్షణ

మత్స్యకార మహిళల జీవనాధారాన్ని మరింతగా అభివృద్ధిపరిచేందుకు వీలుగా వారి నైపుణ్యాన్ని మెరుగుపర్చడం విలువ ఆధారంగా మత్స్య ఉత్పత్తులను సిద్ధం చేయడానికి వీలైన శిక్షణ కార్యక్రమాలను నెట్ఫిష్ నిర్వహిస్తున్నది.

ఈ దిశగా కర్నాటకలోని ఉడిపిలో సెప్టెంబర్ 21న మరొకటి సెప్టెంబర్ 29న సూరత్కల్లో రెండు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమాలను ఎన్జీవో సంస్థలైన కేర్స్, మహిళ మొగవీర సంఘ ఫిషర్ ఉమెన్స్ అసోసియేషన్లతో సంయుక్తంగా జరిగాయి.

శ్రీమతి రేగా గోపాల్, రాష్ట్రస్థాయి స్కిల్ డెవలప్మెంట్ ట్రెయినర్ మంగుళూరు ఈ కార్యక్రమానికి మాస్టర్ బ్రెయినర్గా వ్యవహరించారు. ఇందులో 53 మంది మత్స్యకార మహిళలు పాల్గొన్నారు. శ్రీ సతీష్ మాబెన్ కేర్స్ డైరెక్టర్ తొలుత కార్యక్రమానికి స్వాగతం పలికారు. శ్రీ నారాయణ కె.ఎ. రాష్ట్ర సమన్వయకర్త వచ్చినవారికి కార్యక్రమ లక్ష్యాలను వివరించి చేపల నాణ్యత నిర్వహణ, వ్యక్తిగత ఆరోగ్యం గురించి చెప్పారు. వనరుల గురించి వివరించేందుకు వచ్చినవారు చేపల ఉత్పత్తుల విలువను పెంచుకునేందుకు వీలుగా రొయ్యలతో పచ్చళ్లు, ఎండు రొయ్యలతో పచ్చడి, పొడులు, పలు ఉత్పత్తులను తయారుచేసే పద్ధతులు చెప్పారు.

ఇదేవిధమైన "హేండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్"ను సెప్టెంబర్ 27,28 తేదీలలో తమిళనాడులోని కరైకల్లో స్వచ్ఛంద సంస్థ ఎఫ్.పి.ఒ.తో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 30 మంది లబ్ధిదారులు హాజరయ్యారు.

వారిలో చేపల విక్రేతలు, మత్స్యకార మహిళలు, మత్స్య ఆధార కార్యకలాపాల్లో పాల్గొనేవారు ఉన్నారు. శ్రీ ఎం. మురుగనందం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జి.ఆర్. ఫిషరీస్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫిష్ ప్రాసెసింగ్ టెక్నాలజీ విభాగం అధిపతి రిసోర్స్ పర్సన్గా వ్యవహరించారు. మత్స్య ఉత్పత్తుల అదనపు విలువలను తెలియజెప్పేందుకు వీలైన రీతిలో సైద్ధాంతిక, ఆచరణాత్మక అంశాలను ఈ శిక్షణ కార్యక్రంలో వివరించారు. హాజరైనవారికి ట్రైనింగ్ మాన్యువల్స్ అందజేశారు.

సురత్కల్ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ ఇస్తున్న ప్రదర్శన

కరైకల్లో అదనపు విలువల శిక్షణ

# చేపల ద్వారా సంభవించే వ్యాధులు: భారతదేశంలో దాని స్థితి

కె.పి.జితేంద్రన్

ఆహారంలోని పరాన్నజీవుల ద్వారా మనుషులకు జంతువులకు వ్యాధులు సంభవిస్తాయి. కలుషితమైన మాంసం, చేపలు, మొక్కలు, నీటివల్ల ఈ వ్యాధులు వస్తాయి. అనేక దేశాల్లో ఆహారం ద్వారా తలెత్తే సమస్య కారణంగా ప్రజారోగ్యం తీవ్ర సమస్యగా మారడమే కాక సామాజిక ఆర్థిక సమస్యలకు కారణమవుతున్నది. జలచర పర్యావరణ వ్యవస్థలో సముద్ర జీవులు, పక్షులు, చేపలు కేంద్రాలుగా ఉండి, కలుషితమైన వాటిని ఆహారంగా తీసుకోవడం ద్వారా మనుషులకు వ్యాధులు సంభవిస్తున్నాయి.

సంప్రదాయకంగా, చేపలలోని పరాన్నజీవుల ద్వారా (క్లోనోర్సిస్, ఒపిర్తోసిస్, మెటోర్సిస్, డిఫిలోబోథోరియం, అనిసాంకస్ తదితరాలు) కలుషితమైన చేపల ఉత్పత్తులను వినియోగించడం వల్ల సంభవిస్తాయి. తక్కువ, మధ్యరకం ఆదాయం గల దేశాల్లోని జనాభా వీటి బారిన పడుతుంది. కానీ భౌతికమైన పరిమితులున్నప్పటికీ పెరిగిన జనాభా అంతర్జాతీయ మార్కెట్ల పెరుగుదల, మెరుగైన రవాణా వ్యవస్థ, జనాభా కదలికల్లో వచ్చిన మార్పులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడం మరింత కారణం.

చేపలు, ఇతర సముద్ర జీవుల్లో ఇటీవల కాలంలో పెరుగుతున్న గైర్డియా, ఎన్సెఫలైటోజూన్, క్రొప్టోస్పోన్డియంలకు కారణం పట్టణీకరణతో పాటు మానవ కార్యకలాపాలు పెరిగాయి. వీటికి ఆ పరిస్థితి రావడానికి కోస్తాతీర జలాల్లో చేరే మురుగునీరు, వ్యవసాయ, బయో మెడికల్ వ్యర్థాలు. సముద్రంలోని వెన్నెముకగల ప్రాణుల ద్వారా విస్తృతంగా పెరిగి మానవ ఆరోగ్యానికి ప్రమాదకరంగా పరిణమించింది. దూరప్రాంతాలకు వలసలు, ఆహారాన్వేషణలో జంతువులు, బతికిన, నిల్వ చేసిన చేపల వ్యాపారం తదితరాల కారణంగా భూగోళం హద్దులు దాటి వ్యాధులు వ్యాప్తిస్తున్నాయి. అక్వాకల్చర్ తీవ్రతరం కావడం, ప్రపంచీకరణ దిశగా సముద్ర ఆహార వ్యాపారం విస్తరించడంతో పర్యావరణంతో పాటు ఆరోగ్య పరిస్థితులు క్షీణిస్తున్నాయి. ఈ పరిస్థితిని అర్థం చేసుకుని సముద్ర జీవుల వల్ల మానవులకు కలుగుతున్న అనారోగ్యకారకమైన మూలాలను సముద్రంలో నివసించే జంతువులు, పరాన్నజీవుల వల్ల వ్యాపించే వ్యాధులను ఎదుర్కొనేందుకు సంసిద్ధం కావాలి. ఆహారం ద్వారా కలిగే వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించేందుకు సముద్ర ఆహారం (చేపలు, గుల్ల చేపలు)తో వచ్చే సమస్యల నుంచి ఆహారభద్రతకు కలిగే అడ్డంకుల గురించి ప్రధానంగా భారతదేశంలో ప్రధానంగా ఎగుమతుల గురించి సమాచారం తెలుసుకోవాలి.

## చేపల ద్వారా సంక్రమించే వ్యాధులు

భౌగోళికంగా తక్కువ, మధ్య ఆదాయ వర్గాలు నివసించే దేశాల్లో నివసించే ప్రజలకు చేపల ద్వారా సంక్రమించే వ్యాధులు 'కేంద్రాలుగా' ఉంటాయి. అవి క్రమంగా హద్దులు దాటి విస్తరించడానికి అంతర్జాతీయ వాణిజ్యం, మెరుగైన రవాణా వ్యవస్థ, భౌగోళికంగా వచ్చిన మార్పులు తదితరాలు మాంసం ద్వారా వ్యాధులు రావడానికి కారణం. అదే చేపల ద్వారా మనదేశంలో వ్యాధులు సంక్రమించడానికి కారణమైంది. చేపలు, గుల్ల చేపల కారణంగా సంక్రమించే వ్యాధులు క్లోనోసియాసిస్, ఒపిస్టోర్సియాసిస్, పారగోనిమియాసిస్, ఎచినోస్టోమియాసిస్, అనిసకియాసిస్, యాంజిస్టాంగ్లియాసిస్ తదితరాలు.

కడుపులో ఆహారం ఉండిపోవడం, బయటి గాయాలతో లేదా గీసుకుపోయిన శరీరం కారణంగా వ్యాధులు సంభవిస్తాయి. కడుపులో ఆహారం ఉండిపోవడమంటే పచ్చి చేప మాంసాన్ని లేదా కలుషితమైన చేపను తినడం, చేపమలంతో కలుషితమైన చేపను తినడం, కడుపులోని నీటి కారణంగా అవయువాలు దెబ్బతింటాయి. గాయపడిన చేపలు, చర్మం గీసుకుపోయినవి, కలుషితమైన నీటిలో ఉన్నవి. జలసంబంధమైన వాతవరణంలో చేపల మూలంగా వచ్చే వ్యాధులను ఈ విధంగా వర్గీకరించారు. (1) చేపల ద్వారా వచ్చే వ్యాధులు: చేపలు/ గుల్ల చేపల్లోకి చేరిన పరాన్నజీవులు కొన్ని దశల్లో అభివృద్ధి చెందుతాయి. (2) గుల్ల కారణంగా వచ్చే వ్యాధులు: పరాన్నజీవులు కొన్ని దశల్లో గుల్లలో అభివృద్ధి చెందుతాయి. (3) కూరగాయలు/ నీటి కారణంగా వ్యాపించేవి: ప్రధానంగా యాంత్రికంగా కలుషితమైన చోట పరాన్నజీవులు వివిధ దశల్లో కూరగాయలపై చేరతాయి

జలచర జంతు ఆరోగ్య మరియు పర్యావరణ విభాగం,ఐ.సి.ఎ.ఆర్– సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్వాటర్ ఆక్వాకల్చర్, చెన్నై– 600 028
తమిళనాడు, భారతదేశం, ఇ–మెయిల్: kpjithendran@ciba.res.in

(కలుపు, చెట్లకాంతం తదితరాలు).

చేపల ద్వారా సంక్రమించే వ్యాధులకు సంబంధించి మంచినీటి, ఉప్పునీటి, సముద్ర వాతావరణంలో నివసించే వివిధ రకాలైన జీవులు కారణం. దేశంలోని వివిధ ప్రాంతాలలో జంతువులను ఆశ్రయించే పరాన్నజీవుల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల పెద్దగా ప్రాధాన్యం లభించడం లేదు. ఆహారభద్రత రోజురోజుకు పెద్ద సమస్యగా మారుతున్నది. ప్రత్యేకించి ఎగుమతుల రంగంలో పెద్ద ఎత్తున చేపల ఉత్పత్తులను గడ్డకట్టే స్థితిలో ఎగుమతి చేస్తున్నారు. చేపల ద్వారా సంక్రమించే వ్యాధులకు ఒక ప్రధాన కారణం ఆరోగ్యకరమైన పరిస్థితులు కొరవడడం (పేదరికం, వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం, తీసుకువెళ్లే నీటి కొరత, పచ్చిమాంసం లేదా పాక్షికంగా ఉడికించిన ఆహారం వినియోగించడం) పరాన్నజీవులు ఎదగడానికి అనువైన వాతావరణం మానవ శరీరంలో చేరడానికి జలసంబంధమైన కూరగాయలు వాడకం. భారతదేశంలో ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులు సర్వసాధారణం. ప్రత్యేకించి ఆగ్నేయ, దూరప్రాచ్య దేశాల కంటే చేపల వినియోగం సంప్రదాయ పద్ధతుల్లో వంటచేయడం వడ్డించడం ద్వారా సంక్రమిస్తాయి. అయినప్పటికీ పచ్చి మాంసం తినడం, చేపలను నత్తలను, గుల్లపెంకు గల వాటిని సగం వండడం, కొన్ని జాతుల ప్రజలు వంట చేసేందుకు అనుసరించే పద్ధతులు భిన్నమైనవి. ఎలికపాముల ద్వారా సంభవించే రోగాలను రాకుండా తగ్గించేందుకు పరిశుభ్రమైన తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులను నెలకొల్పాలి. దీనికితోడు ప్రజలను చైతన్యపరిచి వారిని చేపలు/ పీతలు ఇతర జలచరాలను వంటచేసే సమయంలో అంతర్భాగం పూర్తిగా ఉడికే విధంగా చూసుకునేట్టు జాగరూకులను చేయాలి. మానవులు వినియోగించే చేపల ఉత్పత్తులు ఇటువంటి పరాన్నజీవులకు ఆశ్రయమైన ఫలితంగా జంతు సంబంధ వ్యాధులు వస్తాయి.

ఈ పరాన్నజీవుల ప్రభావం భవిష్యత్లో పుట్టే చేపలపై పడి ఆసియా ఆక్వాకల్చర్లో ఊహించిన పెరుగుదలతో ముడిపడి ఉండవచ్చు. ఏదేమైనా, మానవ సంక్రమణ సాంక్రమిక రోగ సాపేక్ష ప్రాముఖ్యతలో చెరువు కల్చర్డ్ ఫిష్ వైల్డ్ క్యాచ్ ఫిష్పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

మొక్కలు, నీటి వల్ల వచ్చే పరాన్నజీవ వ్యాధులు

మొక్కలు, నీటి వల్ల వచ్చే పరాన్నజీవ వ్యాధులివి: ఫాసియోలోప్సియాసిస్, ఫాసియోలసిస్, సిస్టోసోమియాసిస్, క్రిప్టోస్పోరిడియాసిస్, గైర్డియాసిస్. క్రిప్టోస్పోరిడియమ్ ప్రత్యేకించి నీటి వల్ల వచ్చే వ్యాధి. సముద్రజలాల్లోని వెన్నెముక ప్రాణుల్లో చేరే పరాన్నజీవి ఇది.

చేపలను చేరే పరాన్నజీవులతో వచ్చే వ్యాధులు

చేపలను చేరే పరాన్నజీవుల ద్వారా సంక్రమించే వ్యాధులివి: హెటరోఫైసిస్, గ్లాతోస్టోమా, ఎంటమీబా బాలంటిడియమ్, మైక్రోస్పోరిడియమ్ (ఎన్సెఫలిటోజూన్). జలచర జీవులు, పక్షులు ఈ పరాన్నజీవులు ఎదగడానికి ఉపయోగపడి అనేక వ్యాధులు రావడానికి కారణమవుతాయి (గైర్డియా, క్రిప్టోస్పోర్డియమ్, ఎన్సెఫిలోజూన్, ఎంటమోబియా).

ఆహార అలవాట్ల పాత్ర

అనేక ఆసియా దేశాల్లో చేపలు, మాంసాన్ని చేరే పరాన్నజీవులతో వ్యాధులు సంప్రదాయకంగా వంట చేసే పద్ధతుల ఫలితంగా వస్తాయి. దీనికితోడు మంచినీటి, ఉప్పునీరు, వన్యమృగాల మాంసాన్ని

సూపర్ మార్కెట్ ఔట్లెట్లలో తినడానికి సిద్ధంగా ఉన్న చేపలు ఇతర సముద్ర జీవుల ఉత్పత్తులు

సూపర్ మార్కెట్ ఔట్లెట్లలో తినడానికి సిద్ధంగా ఉన్న చేపలు ఇతర సముద్ర జీవుల ఉత్పత్తులు

సూపర్ మార్కెట్ ఔట్లెట్లలో తినడానికి సిద్ధంగా ఉన్న చేపలు ఇతర సముద్ర జీవుల ఉత్పత్తులు

డైనింగ్ టేబుల్పై ముడి లేదా కొద్దిగా వండిన/ ప్రాసెస్ చేసిన 'సుషీ' మరియు ఇతర మాంస ఉత్పత్తులు

సూపర్ మార్కెట్ హోటళ్లలో తినడానికి సిద్ధంగా ఉన్న చేపలు ఇతర సముద్ర జీవుల ఉత్పత్తులు

డైనింగ్ టేబుల్పై ముడి లేదా కొద్దిగా వండిన/ ప్రాసెస్ చేసిన 'సుషి' మరియు ఇతర మాంస ఉత్పత్తులు

సుషి, సుషిమి పేరిట వడ్డించే వంటకాలు చేరిన పరాన్న జీవులతో వ్యాధులు సంక్రమిస్తాయి.

జపాన్ (చిత్రం 1-3) గ్రామీణ ప్రాంతాల్లో. వివిధ ప్రాంతాలకు పర్యాటకుల సంఖ్య పెరగడం వల్ల ఈ వ్యాధులు విస్తరిస్తున్నాయి. పర్యాటకులు, ఈ వ్యాధుల బారినపడిన వారు స్థానికంగా చేసిన వివిధ జాతుల సంప్రదాయ వంటకాలు తినడం వల్ల వ్యాధులు వచ్చాయని వారికి తెలియదు. ప్రపంచవ్యాప్తంగా జపాన్ వంటల్లో ప్రత్యేకమైన సుషి, సుషిమిలను చేపలతో ప్రత్యేకంగా చేస్తారు. జపాన్లో వీటి కోసం ప్రత్యేకమైన రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. చేపల కారణంగా సంభవించే వ్యాధులకు ప్రత్యేకించి అనిసాకియాసిస్ వ్యాధికి ఈ వంటకాలే కారణమని అనుమానిస్తున్నారు.

లిగులా ఇన్టెస్టినాలిస్: మంచినీటిలో నివసించే చేప అంతర్భాగంలో ఉండి వ్యాధికారకమవుతుంది. సాధారణంగా రోచ్ (రస్టిలస్) రకం చేపలు, కాచిన (గ్యాస్ట్రోసెయిస్) రకం చేపల వల్ల ఫెడోపిలీడియన్ సెస్టోడస్ లిగుల, సిస్టోఫెలియస్ పరాన్నజీవులు ఈ చేపల అంతర్భాగంలో చేరతాయి. చేపలను తినే పక్షుల పేగుల్లో ఇవి చాలా పెద్దగా ఎదుగుతాయి. చేపల కణజాలం మొత్తాన్ని ఆవరించుకుంటాయి. కొన్నిరకాల క్షీరదాలు, పక్షుల ద్వారా ఎచినోస్టోమస్ పరాన్నజీవి చేరుతుంది. మానవుల ఆహార అలవాట్ల కారణంగా ప్రమాదవశాత్తు ఈ పరాన్నజీవి ఎచినోస్టోమస్ మనల్ని చేరుతుంది. పచ్చిమాంసం సరిగా వండని మాంసం చేపల కారణంగానే ఇది సంభవిస్తుంది.

జలచర జీవుల పాత్ర

జలచర జంతువుల నుంచి మానవులకు సోకే వ్యాధులకు సముద్రం నుంచి లభించే ఆహారాన్ని తీసుకోవడం, కలుషిత ఆహారం తినడం, చెడిపోయిన సముద్ర ఆహారంతో భౌతిక సంబంధం కలిగి ఉండటం వల్ల ఈ పరాన్న జీవులు చేరతాయి. చేపలు, పీతలు, రొయ్యలు, నత్తలు, ఆలిచిప్పల వల్ల ఎలికపాములాంటి పరాన్నజీవులు దాదాపు 50 రకాలు మనుషులకు వ్యాధికారకమవుతున్నాయి.

ఎలికపాముల వల్ల కలిగే నష్ట ఎక్కువ సందర్భాల్లో చాలా స్వల్పం, అయితే కొన్న సమయాల్లో మాత్రం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. సముద్ర ఆహారంతో వచ్చే వ్యాధులకు ప్రపంచవ్యాప్తంగా సుదీర్ఘమైన తీరప్రాంతాలుండటం, అధికంగా సముద్ర ఆహారం వినియోగించడం, దానికితోడు రవాణా సదుపాయాల మెరుగుదల, సాంకేతిక పరిజ్ఞానం, ఆహార నిర్వహణ నిరంతరంగా జరుగుతున్నది. తాజా జలచర ఆహారం ప్రపంచమంతటా రవాణా అవుతున్నది. కనుక ఈ పరాన్నజీవుల ద్వారా సంభవించే వ్యాధులు కేవలం కోస్తాతీర ప్రాంత ప్రజలకు మాత్రమే పరిమితం కాలేదు.

మానవులను మొత్తంగా ఈ వ్యాధులు పెద్దగా ఇబ్బంది కలిగించకపోయినప్పటికీ నమోదవుతున్న కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. తీర ప్రాంత పర్యావరణాన్ని మానవులు విధ్వంసం చేయడం పెరుగుతున్నది. 'సహజ' సముద్ర ఆహారం పేరిట (ఉదాహరణకు సుషి, సుషిమి) జలచరాలతో వంట చేసే సమయం తగ్గడం తదితర కారణాలన్నీ పరాన్నజీవుల బారిన పడేందుకు కారణమవుతున్నది. ఆహారపదార్థాల అంతర్జాతీయ వ్యాపారంలో వచ్చిన మార్పులతో ప్రత్యేకించి చేపలు, నత్తలు తదితరాలు అందులో కొన్ని కలుషితం కావడంతో రోగకారకమైన పదార్థాలు ఒక ప్రాంతంలోని దేశాల నుంచి దూరప్రాంతంలోని దేశాలకు వెళ్లడంతో 'పరిశుభ్ర' ప్రపంచంలో బతికేవారు కూడా రోగాల బారిన పడుతున్నారు.

వలసల పాత్ర

పారాగోనిమియాసిస్ ఆఫ్రికన్ దక్షిణ అమెరికా దేశాలలో స్థానికంగా ఉంది దీనివల్ల సుమారు 300 మిలియన్ల మంది ప్రజలు ప్రమాదంలో ఉన్నారు. ఇక వలసదారుల సంఖ్య పెరిగిపోవడంతో, జపాన్లో 1980 నుంచి ఈ వ్యాధి తిరిగి పుట్టుకొస్తోంది.

వలస జంతువుల పాత్ర

వలస వెళ్లే జంతువులు, పక్షుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా వ్యాధులు ఇతర ప్రాంతాలకు చేరతాయి. మనుషులు తరచుగా చేసే విమాన ప్రయాణాలు కూడా అందుకు తోడవుతాయి. నీటికోళ్లు పెద్ద సంఖ్యలో ఇతర ప్రాంతాలకు తరలివెళతాయి. దారిపొడవునా అది తింటూ నీరు తాగుతూ వెళతాయి. నిజానికి అనేక ప్రాంతాల్లో పర్యావరణ రక్షణకు చట్టాలున్నప్పటికీ కొన్నిచోట్ల పారే నీటిని తాగునీటిగా వినియోగించుకుంటాయి.

నియంత్రణకు గల దృక్పథం

స్టోల్ 60 ఏళ్ల క్రితమే "దిస్ వర్మీ వరల్డ్" గురించి రాసినప్పటికీ, మనుషుల పేగుల్లో క్రిముల పెరుగుదల ఎలాంటి మార్పు లేకుండా అలాగే సాగుతున్నది. సర్వసాధారణమైన ఎలికపాముల సమస్యకు పేదరికం, పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వాన్నంగా ఉండటం. దీనివల్ల పెరగాల్సిన ఆర్థికాభివృద్ధి మందగిస్తున్నది.

చేపల ద్వారా సంక్రమించే వ్యాధులను నియంత్రించడం జటిలమైనది కనుక బహుముఖ ప్రయత్నం తప్పనిసరి. జలసంబంధ పర్యావరణంతో పాటు వ్యాధికారకాల గురించి కూడా తెలుసుకోవాలి.

ఈ పరిస్థితిని నియంత్రించడానికి మాంసం/ చేపల కారణంగా వచ్చే జంతుసంబంధ పరాన్నజీవులను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలంటే అందుకు సంబంధించి వ్యాప్తి చెందేందుకు రావడానికి గల పరిజ్ఞానంపై దృష్టి సారించాలి. చేపల ద్వారా

సంక్రమించే వ్యాధులను నియంత్రించడం జటిలమైనది కనుక బహుముఖ ప్రయత్నం
తప్పనిసరి. జలసంబంధ పర్యావరణంతో పాటు వ్యాధికారకాల గురించి కూడా తెలుసుకోవాలి.

చేపల ద్వారా వ్యాధుల వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రజలను సమగ్ర ఆరోగ్యదృష్టితో చైతన్యపరచాలి. సరైన విద్య, ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు, తప్పనిసరిగా పరిశుభ్రత పట్ల వ్యక్తిగత శ్రద్ధ, చక్కగా ఉడికిన ఆహారాన్ని భుజించే అలవాటు, తాగేందుకు, స్నానం చేసేందుకు పరిశుభ్రమైన నీటి వాడకం ప్రత్యేకించి చేపలు, నత్తలు, పీతల ప్రాసెసింగ్ పనుల్లో, వ్యాపారాల్లో ఉండేవారు ముఖ్యంగా ఈ అంశాలన్నింటినీ పాటించాలి.

భారతదేశంలో చేపల కారణంగా వచ్చే వ్యాధుల గురించిన సమగ్ర సమాచారం అందుబాటులో లేకపోయినప్పటికీ గత రెండు దశాబ్దాల కాలంగా అనేక గ్రంథాలలో వ్యాధికారకాలకు సంబంధించిన సమాచారం ప్రచురితమైంది. ఈ వ్యాధులకు అవకాశమున్న ప్రాంతాల్లో నివసించే వారు ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవాలి. ఈశాన్య ప్రాంతాల్లోని కొండల్లో (ఎన్ఈహెచ్) నివసించే వారికి వచ్చే ఊపిరితిత్తుల వ్యాధి మినహా మిగిలిన అన్నింటినీ తిరిగి సమీక్షించుకోవాలి. అన్నింటికంటే ముఖ్యమైంది చేపలు, నత్తలు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎలాంటి మురుగు సమస్య లేకుండా చూస్తేనే మత్స్య ఉత్పత్తుల ఆహారభద్రతకు తగిన హామీ ఉంటుంది.

నియంత్రణకు నిరోధానికి వ్యూహాలు

ప్రపంచవ్యాప్తంగా గత కొన్ని దశాబ్దాలుగా భూమి ద్వారా వచ్చే వ్యాధులు తగ్గిపోతుంటే ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతున్నాయి. సాధారణంగా చేపలను ఆహారంగా తీసుకోవడం ద్వారా వచ్చే వ్యాధులను సులువుగా నయం చేసేందుకు జీర్ణాశయ క్రిమిసంహారక మందులు వాడడం ద్వారా అదీ ముందుగా కచ్చితంగా వ్యాధి నిర్ధారణ చేసుకున్న అనంతరం తగ్గించవచ్చు. ఎలికపాములను నియంత్రించే కార్యక్రమం ఈ రోజు చాలా అవసరం. వైద్య సదుపాయాలు అందుబాటులో లేని అతి పేద, నిరుపేద ప్రజలకు అందించేందుకు తగిన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగాగతకొన్నిదశాబ్దాలుగాభూమిద్వారావచ్చేవ్యాధులు తగ్గిపోతుంటే ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతున్నాయి.

దేశంలోని కొన్ని ప్రాంతాల్లో జంతు సంబంధ పరాన్నజీవుల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల తీవ్రత ఉన్నప్పటికీ అంత ప్రాధాన్యం లేకుండా పోయింది. ఆహారభద్రత సమస్య రోజురోజుకు పెరుగుతున్నది. ప్రత్యేకించి ఎగుమతుల విభాగంలో మత్స్య ఉత్పత్తులు ఘనీభూత వస్తువులుగా ఎగుమతి అవుతున్నాయి.

అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్ఎఫ్డిఎ) సిఫార్సుల ప్రకారం చేపలను ఆహారంగా వినియోగించేందుకు మైనస్ 35 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద 15 గంటలు లేదా అంతకంటే తక్కువ, మైనస్ 20 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద 7 రోజుల పాటు నిల్వ చేయవచ్చు. అదేవిధంగా యూరోపియన్ యూనియన్కు చెందిన హజార్డ్ అనాలిసిస్ అండ్ క్రిటికల్ కంట్రోల్ పాయింట్స్ (హెచ్ఎసిసిపి) ప్రకారం చేపల వినియోగం 24 గంటలకు మించి చేయాలంటే ఘనీభవించిన స్థితిలో మైనస్ 20 డిగ్రీల వద్ద ఉంచాలని సిఫార్సు చేసింది.

జలచర ఉత్పత్తులను తినేందుకు వ్యాధులు సోకేందుకు గల ప్రమాదంపై చట్టబద్ధమైన నియమనిబంధనలు లేని, అమలుచేయని దేశాలను ఎంచుకోవడం ఎక్కువ ప్రమాదం. ఉదాహరణకు 1.3 బిలియన్ల జనాభాతో 56 జాతులకు సంబంధించిన ప్రజలున్న చైనాలో జంతుసంబంధ వ్యాధుల నిరోధకం ఒక బృహత్ లక్ష్యం.

ఏది ఏమైనప్పటికీ, సాంక్రమిక వ్యాధుల సర్వే ప్రకారం ఆహార భద్రతను మరింతగా పెంచుకునేందుకు నిర్దిష్టమైన సాంకేతిక పద్ధతులు, వ్యాధికారకాలను కనుగొనే కచ్చితమైన పద్ధతులు అనుసరించాలి. ఉత్పత్తి దశలో, ప్రాసెసింగ్, రవాణా, మార్కెటింగ్ దశల్లో వీటిని పాటించాలి. ప్రజల అనారోగ్యకర ఆహార అలవాట్లు ప్రత్యేకించి కొన్ని జాతులు, బృందాల అలవాట్లను మార్చే ప్రయత్నం జరగాలి.

ముగింపు

రోజురోజుకు మారుతున్న ప్రపంచంలో పరాన్నజీవుల మూలంగా సంభవించే వ్యాధుల వల్ల ఎదురయ్యే జటిల సమస్యలతో పారసిటాలజిస్టులు తలపడుతున్నారు. మారుతున్న మానవ జీవావరణంతో పాటు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు ఈ పరాన్నజీవులను ఎదుర్కొనేందుకు తీవ్రంగా ప్రపంచమంతా గొంతు కలుపుతున్నది. దానికితోడు అనేక దేశాల్లో ఆహారం కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులు ప్రధానంగా ప్రజారోగ్యానికి పెద్ద సమస్యగా మారింది. ఇది మానవులకే కాక జంతువుల ఆరోగ్యంతో ముడిపడి ఉంది.

రెట్టించిన శక్తితో పరాన్నజీవుల ద్వారా సంక్రమించే వ్యాధులను నియంత్రించాలి. సంప్రదాయకంగా జరిగే జంతువధలు జలచర జంతువులు/ సముద్ర ఆహారం పెరిగిన చేపల ఉత్పత్తికి అనుగుణంగా ఆరోగ్యకరమైన పద్ధతులను అనుసరించి చేపల ఉత్పత్తులను మానవ వినియోగానికి అనువుగా ప్రాసెస్ చేయాలి.

అంతేకాక, జలచర పారాసైటాలజిస్ట్లతో కూడిన జాతీయ నెట్వర్క్ నెలకొల్పడం అవసరం. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చేపల మూలాలతో పాటు వాటి ద్వారా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధుల గురించి జాతీయ రక్షిత విధానాలను ఏర్పాటు చేయాలి.

చేపల మూలాలను పరిగణనలోకి తీసుకుని ఆహారభద్రత సమస్యలను పరిష్కరించే దిశగా జాతీయ స్థాయిలో రక్షిత విధానాలను నెలకొల్పేదిశగా పరిశోధనలు సాగుతున్నాయి.

# పర్యావరణ పరిరక్షణతో రైతుల రొయ్యల సాగు

రైతు సమావేశం ప్రారంభోత్సవం

వల్సాద్ జిల్లా పంచాయితీ కార్యాలయంలోని రాజీవ్గాంధీ హాల్లో సెప్టెంబర్ 20వ తేదీ వల్సాద్ ప్రాంతీయ ఎంపెడా ఆధ్వర్యంలో రొయ్యల రైతుల సమావేశం జరిగింది. 'పర్యావరణ పరిరక్షణతో రైతుల రొయ్యల సాగు' అనే అంశంపై చర్చించారు. దాదాపు 70 మంది హింగ్రాజ్, కోసంబ, దండికాక్వాడి, పాల్సన, భాగల్, మాల్వన్ గ్రామాల నుంచి పాల్గొన్నవారు రొయ్యల సాగులో ఎదురవుతున్న సమస్యల గురించి చర్చించారు.

స్వాగతోపన్యాసంలో, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మారుతి డి ఎలిగార్ మాట్లాడుతూ రొయ్యల నర్సరీల ఏర్పాటు వల్ల రోగాల బారి నుంచి బయటపడవచ్చుని చెప్పారు. భరూచీ రైతులు దాదాపు యాభై నర్సరీలను ఏర్పాటు చేశారు. కట్వార్లోనే 32 నర్సరీలున్నాయి. వీటిలో ఎక్కడా రోగాల సమస్య లేదు. ఉత్పత్తి 10 నుంచి 12 మెట్రిక్ టన్నులుందని ఆయన వివరించారు.

గుజరాత్ ఆక్వాకల్చర్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నరేంద్ర జె టాండెల్ రైతుల సమావేశాన్ని ప్రారంభిస్తూ రైతులు రోగాల సమస్యలను అధిగమించేందుకు ఎంపెడా అభివృద్ధి చేసిన మేలైన యాజమాన్య పద్ధతులను పాటించమని కోరారు. మంచి ఫలితాలు సాధించేందుకు క్రమశిక్షణ అవసరమని ఆయన చెప్పారు.

వల్సాద్ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సమీర్ మాట్లాడుతూ గుజరాత్లో మత్స్యశాఖ చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. వల్సాద్ అక్వాకల్చర్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీభగవాన్భాయ్ రైతుల పర్యావరణ పరిరక్షణతో చేపల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతిలో సాగించాలని హితవు పలికారు.

మెందర్లోని మెసర్స్ అనేవి ఉపాధ్యక్షులు శ్రీసాజీ చాకో మాట్లాడుతూ గుజరాత్లో రొయ్యలసాగు పరిస్థితులు గతంలో ప్రస్తుతం ఎలా ఉన్నాయో చెబుతూ రొయ్యలసాగులో జీవసంబంధ రక్షణ ప్రాధాన్యతను వివరించారు.

సాంకేతిక సమావేశంలో 'హెటరోట్రాపిక్ ఆటో రీసైక్లింగ్ అక్వాకల్చర్ టెక్నాలజీ' (హెచ్ఎఎటి) అనే అంశంపై ఎలిగార్ మాట్లాడుతూ రోగాల సమస్యలను నివారించేందుకు ఎంపెడా–ఆర్జిసిఎలు అభివృద్ధిపరిచాయని, రొయ్యల సాగులో విజయం సాధించేందుకు ఎస్పిఎఫ్ సీడ్ కారణమన్నారు.

వల్సాద్ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సమీర్ కోస్తా అక్వాకల్చర్ అథారిటీ లైసెన్స్ రొయ్యలసాగులో దాని ప్రాధాన్యత మార్గదర్శకాలు, సిఎఎ లైసెన్స్ దరఖాస్తు తదితరాల గురించి చెప్పి రైతులు ఎలాంటి జాప్యం లేకుండా సిఎఎ లైసెన్సు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రజార్అలీ ఎంపెడా కొత్త పథకాలను వివరించారు. సర్టిఫికేషన్, ప్రాథమిక ఉత్పత్తికి సర్టిఫికేషన్ సాయం, సొసైటీలకు సాయం గురించి చెప్పారు.

రైతులు ఫిష్ ఎక్ఛేంజి పోర్టల్లో తన పేరు నమోదు చేసుకునేందుకు ఎలాంటి పద్ధతులు అనుసరించాలో చెబుతూ దానివల్ల కలిగే ప్రయోజనం లాభాలను వివరించారు. ఎంపెడాతో ఆన్లైన్లో రైతులు నమోదు చేసుకోవడానికి గల ప్రాధాన్యతను చెప్పారు.

ఫీల్డ్ సూపర్వైజర్ శ్రీ భావిన్ ఎం ఘెరావర యాంటీబయాటిక్లు వాడని రొయ్యల పెంపకం కోడ్ గురించి చెప్పి రొయ్యలసాగులో యాంటీబయాటిక్ వాడకం నిషిద్ధమన్నారు.

రైతు సమావేశంలో ఎంపెడా డిప్యూటీ డైరెక్టర్, శ్రీ మారుతి డి. ఎలిగర్ ప్రారంభోపన్యాసం

బరూచ్ జిల్లా నుంచి వచ్చిన రొయ్యలసాగుదారు శ్రీ జయంతి మాట్లాడుతూ ఆనైన్ రొయ్యల నర్సరీలో తన అనుభవాలను పంచుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా నిరంతరంగా

రైతు సమావేశంలో ఎంపెడా డిప్యూటీ డైరెక్టర్, శ్రీ మారుతి డి. ఎలిగర్ ప్రారంభోపన్యాసం

రొయ్యలసాగు చేసి అద్భుత విజయం సాధించానన్నారు.

చర్చల సందర్భంగా రైతులు లేవనెత్తిన ప్రశ్నలకు ఎంపెడా అధికారులు వాటిని నివృత్తి చేశారు. రైతుల సమావేశం ముగింపు సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీరజాక్అలీ ఎగుమతులకు అనువైన యాంటీబయాటిక్లు వాడని నాణ్యమైన రొయ్యలను ఉత్పత్తి చేస్తున్న గుజరాత్ రైతులకు అభినందనలు తెలియజేశారు.

అదే అంశంపై ఆగస్ట్ 27 నుంచి 31 వరకు వలసాద్ ప్రాంతీయ మండలి ఆధ్వర్యంలో సూరత్ జిల్లా సచిన్లో రైతుల ప్రయోజనం నిమిత్తం సచిన్ కమ్యూనిటీ హాల్లో సమావేశం జరిగింది. తొలిరోజు శిక్షణకు వందమంది రైతులు హాజరయ్యారు.

శిక్షణకు హాజరైనవారి నమోదు పూర్తయ్యాక శ్రీ మారుతి డి. ఎలిగార్ ఆహుతులకు స్వాగతం పలికి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరం నిర్వహించడానికి గల ప్రయోజనాన్ని రొయ్యలసాగు అభివృద్ధికి ఎంపెడా పాత్ర వివరించి శిక్షణకు వచ్చినవారు క్రమం తప్పకుండా హాజరు కావాలని కోరారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం, ఎంపెడా అధికారులు వివిధ సాంకేతిక అంశాలపై తరగతులు తీసుకున్నారు. శ్రీ మారుతి డి. ఎలిగార్, శ్రీ భావన్ ఘెరావరలు రొయ్యలసాగు ఎంపెడా పాత్ర, పర్యావరణ రక్షణతో రొయ్యలసాగు, రొయ్యల గుర్తింపు జీవనగమనం చెరువు సంసిద్ధత గురించి చెప్పారు.

ఆగస్ట్ 28న అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రజాక్ అలీ, జెటిఒ(ఎక్స్యూ) శ్రీ ఎం.ఎ.పాటిల్ స్థలం ఎంపిక, చెరువు నిర్మాణం, సీడ్ ఎంపిక, ప్యాకింగ్, రవాణా, వాతావరణ పరిస్థితులకు అలవాటుపడటం, స్టాకింగ్, నీటి నాణ్యత నిర్వహణ గురించి వివరించారు.

తరువాతి రోజు, సూరత్ జిల్లాలోని చోర్యాసి తాలూకా ఆహు సుల్తానాబాద్ గ్రామంలోని శ్రీ రోహన్భాయ్ పటేల్ రొయ్యలచెరువు చూసేందుకు శిక్షణకు వచ్చినవారు క్షేత్ర సందర్శనకు వెళ్లారు. శ్రీ మారుతి డి ఎలిగార్, శ్రీ రజాక్అలీ నేతృత్వంలో ఈ సందర్శన సాగింది. శిక్షకులకు చెరువు నిర్మాణం, నిర్వహణ, జీవనపరిరక్షణ చర్యలు, మంచి నిర్వహణ పద్ధతులు (జిఎంపిలు) క్షేత్ర పనిముట్లు వినియోగించి వివిధ నీటి నాణ్యత పరిమితులు తెలుసుకోవడం గురించి వివరించారు. ఆ చెరువు యజమాని శ్రీరోహన్భాయ్ తన అనుభవాలను వన్నమెయ్ రొయ్యలసాగు పద్ధతిని శిక్షకులకు తెలియచేశారు.

ఆగస్ట్ 30న భూమి కౌలు విధానం, జిల్లా కలెక్టర్కు లేదా మత్స్య శాఖకు రొయ్యలసాగు నిమిత్తం ప్రభుత్వ భూమి కేటాయించమని దరఖాస్తు పెట్టుకునే పద్ధతి, జీవానుకూల యాంటీబయోటిక్స్ వాడకుండా చేపల పెంపకం, అనంతర నిర్వహణ, మార్కెటింగ్, ఆక్వాకల్చర్లో హెచ్ఎసిసిపిల గురించి ఎంపెడా అధికారులు వివరించారు. మిగిలిన ముఖ్యమైన సాంకేతికాంశాలను చివరిరోజైన ఆగస్ట్ 31న చెప్పారు.

రైతు సమావేశానికి హాజరైనవారు

కార్యక్రమం చివరి రోజైన ఆగస్ట్31న ప్రోగ్రామ్ కోసం జాబితా చేసిన మిగిలిన ముఖ్యమైన సాంకేతిక అంశాలపై, ఎంపెడా అధికారులు తరగతులు నడిపించారు.

శ్రీ మారుతి ఎలిగార్, శ్రీ భావిన్లు రోగాల నిరోధం, నియంత్రణ, ఆక్వాకల్చర్ అథారిటీకి మార్గదర్శకాలు, లైసెన్సు ఎలా దరఖాస్తు చేయాలి, వన్నమె కల్చర్, జీవరక్షణ చర్యలు, ఆక్వాకల్చర్లో మార్పులపై

రైతు సమావేశానికి హాజరైనవారు

సోదాహరణంగా వివరించారు. శిక్షకులకు పరీక్షలు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగించుకున్న 100 మందికి ముగింపు సందర్భంగా సర్టిఫికేట్లు అందచేశారు. శ్రీ భావిన్ ఆహుతులకు స్వాగతం పలికారు.

శ్రీ మారుతి ఎలిగార్ సర్టిఫికేట్లను విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ముగింపు సభలో అందచేశారు. శ్రీ భావిన్, శ్రీ ఎం. ఘెరావర వందన సమర్పణ చేశారు.

# ఉత్తర కన్నడలో రొయ్యల రైతులకు శిక్షణ కార్యక్రమాలు

ఉత్తర కన్నడ జిల్లా అంకోలా తాలూకా బెలమబార్, అవెర్సా గ్రామాలకు చెందిన రైతులు నెల వయస్సున్న ఎల్. వన్నామీ సీడ్ రోగాల బారిన పడటంతో ఇబ్బందులకు గురయ్యారు. ఈ రొయ్యల సీడ్ను తమిళనాడు లేదా పాండిచ్చేరిలోని హేచరీస్ నుంచి తెచ్చి ఉండవచ్చు.

ఈ ప్రాంతంలో వచ్చిన రోగాలను ఎదుర్కొనేందుకు 20 మంది రైతులకు మూడు రోజుల శిక్షణ శిబిరం నిర్వహించారు. కర్వార్లోని కర్నాటక యూనివర్శిటీకి చెందిన పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంలో మెరైన్ బయాలజీలో పనిచేసిన పూర్వ ప్రొఫెసర్ డాక్టర్ వి.ఎస్.నాయక్, అంకోలాలోని రాష్ట్ర మత్స్యశాఖ పరిశోధన, సమాచార కేంద్రం (మెరైన్) విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. చంద్రకాంత్లు ఈ శిబిరాన్ని నిర్వహించారు.

ప్రారంభోపన్యాసంలో డాక్టర్ నాయక్ సహకారం ప్రాధాన్యాన్ని రైతాంగం మధ్య ఈ సహకార మార్పిడితో విజయవంతమైన పంట సాధించవచ్చన్నారు.

అనంతరం, ఆయన రొయ్య శరీర నిర్మాణం, ఇతర రకాలైన పీతలు, పెద్ద రొయ్యలు, సాధారణమైన వాటి గురించి వివరించారు.

డాక్టర్ చంద్రకాంత్ నీటి నాణ్యత నిర్వహణ, ఆహారం, ఆహార నిర్వహణ రొయ్యల చెరువు ఎలా ఉండాలో చెప్పి నీరు, మట్టి, ఆహార నాణ్యతలకు సంబంధించిన అనుభవాలను వారితో పంచుకున్నారు.

క్షేత్ర సందర్శన

డిప్యూటి డైరెక్టర్ శ్రీ విజయకుమార్ ఎరగాల్, జూనియర్ టెక్నికల్ అధికారులు శ్రీ రామర్, శ్రీ శిరోద్కర్లు రొయ్యల చెరువులకు స్థల ఎంపిక, రొయ్యల చెరువుల నిర్మాణం నీటి నియంత్రణ నిర్మాణాత్మకంగా, ఎంపికకు ముందు నిర్వహణ, సీడ్ ఎంపిక, నీటి పరిమితుల వివరం, రొయ్యల ఆరోగ్య నిర్వహణ, ఆక్వాకల్చర్లో యాంటీబయాటిక్ల నిషేధం, పంట నిర్వహణ పద్ధతులను తరగతుల్లో వారు వివరించారు.

క్షేత్ర సందర్శన

రెండోరోజు బాద్ గ్రామంలోని మెసర్స్ వెస్ట్కోస్ట్ ఆక్వాకల్చర్ (ప్రై) లిమిటెడ్కు క్షేత్ర సందర్శన ఏర్పాటు చేశారు. పాల్గొన్నవారికి ఆటోమేటిక్ ఫీడర్ గురించి, పి.లైన్ పాండ్లలో స్లడ్జ్ పంపుల నిర్వహణ, బర్డ్ ఫెన్సింగ్, క్రాబ్ ఫెన్సింగ వంటి జీవరక్షణ చర్యలు, టైర్డిప్, హాండ్వాష్, సీసీటీవీ కెమెరాలు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి గురించి తెలియజేశారు.

హొడ్వాడ్ గ్రామానికి చెందిన రైతు శ్రీ దీపక్ నాయక్ ముగింపు కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. ఆయన ఎంపెడాతో ఎన్రోల్ చేసుకోవడం వల్ల ఎగుమతులకు గల అవకాశాలను తెలుసుకోవచ్చని యాంటీబయాటిక్స్ వాడటం వల్ల గతంలో అనేక పడవల లోడు తిరస్కరణకు గురైందన్నారు. ఆయన పాల్గొన్నవారికి సర్టిఫికెట్లను ప్రదానం చేసి స్టైఫండ్ అందించారు. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీ జి. రామర్ వందన సమర్పణ చేశారు.

మరో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఉత్తరకన్నడ జిల్లా కుమ్టా తాలూకా హోలనగద్దె గ్రామంలో మెసర్స్ అఘనాశిని ఆర్గానిక్ ఆక్వా ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటి కార్యదర్శి శ్రీ విష్ణు పాట్గర్ వినతి మేరకు జరిగింది. హోలనగద్దె నుంచి 20 మంది రైతులు

తరగతిలో బోధన చేస్తున్న శ్రీ శిరోద్కర్, జెటివో ఎంపెడా

మసూర్ గ్రామస్థులు పాల్గొన్నారు. శ్రీ పాట్గర్ ప్రారంభించిన

తరగతిలో బోధన చేస్తున్న శ్రీ శిరోధ్కర్, జెటివో ఎంపెడా

